నేటి దినపత్రిక
సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 29 । ఫిబ్రవరి । 2024 । పేజీలు : 8




## ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి



2 లో

# ముగిసిన జన జాతర





ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) : నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా భక్తజనకోటిని విశేషంగా ఆకట్టుకున్న మేడారం జన జాతర బుధవారం తిరుగువారం మొక్కలతో పరిసమాప్తమైంది. ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుపొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 21 నుండి 24 వరకు అంగరంగ వైభవంగా

మిగతా 5లో..

తిరుగువారం మొక్కలతో
రద్దీగా మారిన మేడారం

పూజారుల మొక్కలతో మేడారం
జాతర పరిసమాప్తం



## పీవీని అవమానించిన పార్టీ కాంగ్రెస్

పీవీ చేసిన సేవలను గుర్తించి
భారత రత్న ప్రకటించిన
ఘనత మోదీ ప్రభుత్వానిదే

కేసీఆర్ అందరినీ
వాడుకొని వదిలేసే రకం

వంగరలో పీవీ పార్క్, పీవీ లైబ్రరీ
ఏర్పాటు చేస్తానన్న హామీ ఏమైంది

బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి,
కరీంనగర్ ఎంపి
బండి సంజయ్ కుమార్

2 లో



## మీడియా ప్రతినిధులకు వన దేవతల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ
అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ
మంత్రి దనసరి సీతక్క

2 లో



## బదిలీలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో
అదనపు కలెక్టర్లు,
ఆర్డీఓలు బదిలీలు

7 లో

## దేశ పురోగతికి ఎంతగానో దోహద పడుతున్న సైన్స్ టెక్నాలజీ



సైన్స్
టెక్నాలజీని
అభివృద్ధి చేయాలనే
సంకల్పంతో కృషి చేస్తున్న ప్రభుత్వం

జీవన విధానంలో సైన్స్ ఒక భాగం

సైన్స్ టెక్నాలజీతో
మరింత ముందుకెళ్లుతున్న దేశం

రాష్ట్ర పర్యావరణ, అటవీ
టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. వాణి ప్రసాద్

7 లో

# మీడియా ప్రతినిధులకు వన దేవతల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయి

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

## జాతర కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల తెలియజేసిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు



ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్): బండారుపల్లి గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క మీడియా ప్రతినిధుల కృతజ్ఞత సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జాతర కోసం ఈ ప్రాంత బిడ్డలుగా శ్రీ సమ్మక్క సారమ్మ వనదేవతల కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలియజేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. జాతర నిర్వహణ, నిరంతరం బయట ప్రపంచానికి తెలియజేసిన పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అమ్మవాళ్ళ దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మొదటిసారిగా జాతర నిర్ణయాధికారంతో నిర్వహించడం జరిగిందని దీని ద్వారా ఎంతో అనుభవం వచ్చిందని అన్నారు. జాతరలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయడం జరిగిందని ప్రతి ఒక్కరి అనుభవాల అనుసారం పుస్తక రూపంలో పొందుపరిచి లోపాలను పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే మొట్టమొదటిసారిగా యుద్ధ ప్రాతిపాదికన పనులు ప్రారంభించడం జరిగిందని ఊహించిన దానికంటే భక్తుల సంఖ్య పెరిగిందని అయినప్పటికీ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మీడియా ప్రతినిధులు జాతర విషయంలో ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించాలో జాతరలో జరిగిన లోపాలను అనుభవాలను సూచనలను సలహాలను అందించాలని అందరి సూచనల సలహాల ప్రకారం మేడారం జాతరను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. జాతర నిర్వహణ త్రిసభ్య కమిటీ (మంత్రి, కలెక్టర్, ఎస్పీ) మాదిరిగా నిర్వహించడం జరిగిందని అన్నారు. జాతర ముగిసిన అనంతరం వనదేవతలను వన ప్రవేశం చేసే సమయంలో చిరుజల్లులతో అమ్మవారి దీవెనలకు సంకేతంగా రావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసిందని అమ్మవార్ల దీవెనలు అందరికీ ఉంటాయని అన్నారు. ములుగు కేంద్రంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి గిరిజన యూనివర్సిటీ తరగతులు జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్లు ప్రారంభించడం జరుగుతుందని గోదావరి నది జనాలు రామప్ప సరస్సు నుంచి లక్నవరం సరస్సులోకి మళ్లించే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర ముందు నుంచి జాతర ముగిసే వరకు మేడారం ప్రాంతం భక్తులతో కళకళలాడిందని అధికారుల అంచనాలకు మించి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారంటే జాతర గూర్చి మీడియా విస్తృత ప్రచారం ద్వారానే సాధ్యం అయిందని, కవరేజ్ విషయంలో మీడియా ప్రతినిధులకు అసౌకర్యం కలకూడదని ప్రత్యేకంగా మీడియా పాయింట్ ను సైతం నిర్మించామని అన్నారు. జాతర విజయవంతంలో కీలకపాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతర విజయవంతం అవడంలో మీడియా అత్యంత కీలక పాత్ర పోషించిందని అన్నారు. జాతర నిర్వహణలో నిరంతరం మంత్రి సహకారం అందించడం జరిగిందని వారు పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం పోలీస్ అధికారులు అర్ధవంతంగా విధులు నిర్వర్తించడం జరిగిందని అన్నారు. గత జాతరతో పోలిస్తే ఈ జాతరను ఎలాంటి రోడ్ ప్రమాదాలు జరగకుండా చూసుకుందామని మూల మలుపులు యూ టరన్స్ వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి రఫీక్, డిఎస్పి రవీందర్, తాహసిల్దార్ విజయభాస్కర్, రవీందర్, జిల్లా మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








## ఇంటర్ పరీక్షా కేంద్రాలను

# సందర్శించిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 28 ,మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభం కాగా ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని అన్నారు. సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

# పీవీని అవమానించిన పార్టీ కాంగ్రెస్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ : పీవీని కాంగ్రెస్ పార్టీ ఎందుకు అవమానించిందో ఇప్పటికి వివరణ ఇవ్వలేదని బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పీవీ స్వగ్రామమైన వంగరలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని , భారత రత్న పీవీ నర్సింగరావు స్వగ్రామాన్ని , స్వగృహాన్ని సందర్శించడం చాలా ఆనందం గా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రధానిగా పని చేసిన ఏకైక నా యకుడు పీవీ తెలంగాణ ఠీవి అన్నారు. బహుభాషా కోవిదుడు కవిగా, రచయితగా , జర్నలిస్టుగా పని చేశారని చెప్పారు. విశ్వనాథ సత్యనారా యణ రచించిన వేయి పడగల ను హిందీ లోకి అనువదించిన వ్యక్తి పీవీ అన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని గట్టెక్కించిన పీవీ దేశానికి చేసిన సేవలను గుర్తించి భారత రత్న ప్రకటించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనన్నారు. పీవీ లాంటి గొప్ప వ్యక్తి చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్యక్రియలు జరపకుండా పీవీ ఆత్మ ను , ఆయన కుటుంబ సభ్యులను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పీవీని కాంగ్రెస్ పార్టీ ఎందుకు అవమానించిందో ఇప్పటికి వివరణ ఇవ్వలేదని పేర్కొన్నారు. పీవీ కి భారత రత్న ప్రకటించినా కనీస సంతోషం కూడా వ్యక్తం చేయని పార్టీ అన్నారు. పీవీనే కాదు రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ ను కూడా అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అంబేద్కర్ కు భారత రత్న తో పాటు ఆయన నడియాడిన ప్రదేశాలను పంచ తీర్థాలుగా ప్రకటించిన పార్టీ బిజేపి పార్టీ అన్నారు. కేసీఆర్ అందరినీ వాడుకొని వదిలేసే రకం అని చెప్పారు. ఎన్నికలప్పుడే పీవీ గుర్తుకొస్తారని ఎన్నికలైపోగానే మర్చిపోతారని పేర్కొన్నారు. వంగరలో పీవీ పార్క్ , పీవీ లైబ్రరీ ఏర్పాటు చేస్తానన్న హామీ ఏమైందని అన్నారు. పీవీ అంబేద్కర్ లను కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు అవమానించాయని చెప్పారు. ఈ రెండు పార్టీ లకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో బీజేపి నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



## విద్యార్థులకు సైన్స్ పోటీల నిర్వహణ, బహుమతులు అందజేత

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ అధ్యక్షతన సైన్స్ ఉపాధ్యాయులు జి. సుందర్, సిహెచ్. మాధవి, శశిధర్ వివిధ రకాల సైన్స్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయ మాట్లాడుతూ భారతీయ సైంటిస్ట్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28 లో కనుగొన్న సందర్భంగా 1987 నుండి ప్రతి సంవత్సరం భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. జి. సుందర్ మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో విశేష కృషి చేసిన భారతరత్న నోబెల్ బహుమతి గ్రహీత భారతీయ శాస్త్రజ్ఞులు సివి రామన్ భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచ దేశాలలో మన భారతదేశాన్ని నిలిపారని, విద్యార్థులు విజ్ఞాన ఆలోచన పెంపొందించుకొని శాస్త్ర, వైజ్ఞానిక పరిశోధన రంగాలలో ఆసక్తిగా పాల్గొని భారతీయ కీర్తిని పెంపొందించాలని అన్నారు. సైన్స్ పై అవగాహన పెంపొందించే స్కిట్స్ పిల్లలతో ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైన్స్ ప్రయోగాలు, సైన్స్ మేళా, పాటలు, డ్రాయింగ్,రంగోలి, క్విజ్ ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు జి సుందర్, సిహెచ్ మాధవి, ఉపాధ్యాయులు శ్రీమతి సునీత, సంతోష్ కుమార్, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, వేముల మమత, కే మాధవి, టి మురళి, కే మోహన్ రావు, ఓ కృష్ణ, వనం రమేష్, చింతకింది ఇందిర, జాహిద్ లు పాల్గొన్నారు.




## ఏకశిలా పాఠశాల నందు సైన్స్ దినోత్సవ వేడుక

## హాజరైన చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య ఫిబ్రవరి (28 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఉన్న ఏకశిలా ఈ టెక్నో పాఠశాల నందు సివి రామన్ జయంతి సందర్భంగా పాఠశాల అడ్మిన్ ఇంచార్జి బాబా మాస్టర్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యత వాటి యొక్క ఆవశ్యకతను వివరిస్తూ స్టేట్ లెవెల్ అటల్ టింకరింగ్ ల్యాబ్ పెస్టి సైన్స్ ఫెయిర్ లో మొదటి స్థానం సాధించినందుకు సైన్స్ డిపార్ట్మెంట్ ఇన్చార్జిలను అభినందించారు, అనంతరం గైడ్ టీచర్ సహకారంతో తయారుచేసిన సుమారు 447 ప్రాజెక్టుల్ని పరిశీలించి విద్యార్థుల భాష కౌశల్యాన్ని కొనియాడారు ఇష్టంతో కష్టపడుతూ శాస్త్రీయ ధృప్పతాల్ని పరిశీలన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటే ఏదైనా సాధించవచ్చునని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సూచించి ఎంపిక చేసిన ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందించి అత్యుత్తమ సైంటిస్టుల్ని తయారుచేసి దేశ సేవలో పాల్గొని మరిన్ని సేవలు అందించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది , ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ ఇన్చార్జి బాబా మాస్టారు, వైస్ ప్రిన్సిపాల్ కోనూరు రవికిరణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది,



## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల పరిశీలిన

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి28,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ,బస్టాండ్ వద్ద నలంద కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డేవిడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సత్యనారాయణ అదనపు కలెక్టర్ కు వివరిస్తూ జిల్లాలో వివిధ కళాశాలల నుండి 19 సెంటర్ లలో ఇంటర్ ప్రథమ వార్షిక పరీక్షలను వ్రాయుటకు సాధారణ, వృత్తి విద్యా కోర్సులకు 4,935 మంది హాజరు కానుండగా 362 మంది గైర్హాజరు కాగా 4573 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ,తహసీల్దార్ భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. అలాగే ప్రేరణ, ఆరోగ్యం పైన విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వారి మిషన్ విద్య విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థుల మేలు కొరకు అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి అధ్యక్షతన నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్- మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ, కెరీర్, మరియు ఆరోగ్యం పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ సభ్యుల బృందం జాతీయ అధ్యక్షులు డాక్టర్ శంకర్, జిల్లా కోఆర్డినేటర్స్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, వినోద్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే 10వ తరగతిలో ప్రతిభగల విద్యార్థులకు, ఇంటర్ జూనియర్ కాలేజీ అడ్మిషన్, పాలిటెక్నిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచితంగా బుక్స్ పంపిణి చేసారు. విద్యార్థులు బుక్స్ ను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని సూచించారు. అలాగే ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ నర్సరీ వద్ద షేడ్ నెట్ మాయం...!

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామపంచాయతీ నర్సరీ వద్ద మొక్కల సంరక్షణ కోసం వేసిన షెడ్ నెట్ (గ్రీన్ మ్యాట్) ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పుల్లయ్యబోడు తండ గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి శ్రావణ్ కుమార్ బుధవారం తెలిపాడు.ఈ మేరకు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. పుల్లయ్యబోడు తండా గ్రామపంచాయతీ నర్సరీ వద్ద మొక్కల సంరక్షణ కోసం ఈనెల 24వ తేదీన షేడ్ నెట్ వేయడం జరిగిందన్నారు.25 వ తేదీన ఉదయం వచ్చి చూసే సరికి షేడ్ నెట్ కనిపించలేదన్నారు. షేడ్ నెట్ ను దొంగింలిచిన వారి పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు శ్రావణ్ కుమార్ తెలిపాడు.

## సిద్ధార్థలో ఘనంగా సైన్స్ డే వేడుకలు




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మరింత అవగాహన పెంచుకావాలన్నారు విద్యార్థులు నూతన విషయాలపై కొత్త కొత్త పరిశోధనలు చేయాలని శాస్త్ర సాంకేతిక రంగాలను వినియోగించుకొని ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్ కావాలన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జక్కుల జగదీశ్వర్, వల్ల వేణు, మేడి రమేష్, దామెర గణేష్, వైనాల రాజు, కృష్ణ మోహన్, వీరాచారి, నవీన్, కుమార్, సృజన, పద్మ, కవిత, రోజా, స్వప్న, రజిత, మౌనిక, శైలజ, దివ్య జ్యోతి, సునీత, స్రవంతి, శిరీష పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన విశ్రాంత ఉద్యోగులు




తొర్రూర్ తొర్రూర్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా శాంత కుమార్ ఇటీవల నియమితులయ్యారు. కమిషనర్ ను తొర్రూర్ మండలానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు .ఇట్టి.సామా రెడ్డి, కార్యదర్శి ఎం .డి. యాకూబ్, ఉపాధ్యక్షులు. సంజీవరెడ్డి, వీరభద్రం ,ఎల్ల గౌడ్ వెంకటనారాయణ, పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన పర్వతగిరి కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి (ఫిబ్రవరి 28) సూర్య న్యూస్: తెలంగాణ వర్డ్ చైర్మన్ గా ఎన్నికైన అజ్మతుల్లా హుస్సేని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మోహన్ రాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను అస్మికంగా పరిశీలించిన కలెక్టర్ పావీణ్య



వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)బుధవారం వరంగల్ నగరం లోని పోచమ్మ మైదాన్ ఎస్ ఆర్ కళాశాల, కృష్ణకాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన దృష్ట్యా ఆయా కళాశాలలలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.నిఘా నేత్రాల ఏర్పాటును, పనితీరు, పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.పరీక్ష జరుగుతున్న తీరు, విద్యార్థుల హాజరు వివరాలు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్లు, కళాశాల ప్రిన్సిపాళ్లు కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని పరీక్ష గదులను పరిశీలించి పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన ఫర్నిచర్, త్రాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ఆర్ ఐ జలపతి, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, ప్రిన్సిపళ్లు తదితరులు ఉన్నారు.



# జాతీయ సైన్స్ రోజును పండుగలా నిర్వహించాలి

### ట్రైని ఐపీఎస్ పండరి చేతన్

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని జాతీయ సైన్స్ డే సందర్భంగా బుధవారం చైతన్య టెక్నో స్కూల్లో ప్రిన్సిపాల్ భార్గవి అధ్యక్షతన జాతీయ సైన్స్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా ట్రైని ఐపీఎస్ ఆఫీసర్ పండరి చేతన్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డాక్టర్ సివి రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శాస్త్రవేత్తలను స్మరించుకున్నారు. ఐపీఎస్ పండరి చేతన్ మాట్లాడుతూ సైన్స్ డే రోజు మనము ఒక జాతీయ పండగల జరుపుకోవాలని అన్నారు. ఎంతోమంది శాస్త్రవేత్తలను మనం ఒక ఆదర్శంగా తీసుకొని నిజ జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని వారు ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసి విపులమైన కూడా ఆ గమ్యాన్ని సాధించేవరకు వదిలిపెట్టలేదని మనం కూడా జాతీయ శాస్త్రవేత్తలను ఒక హీరోగా రోల్ మోడల్ గా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు నేను ఐపీఎస్ లాగా మీ ముందు ఉండడానికి కారణం శాస్త్రవేత్తలు, నాకు బోధించిన ఉపాధ్యాయులు, నా తల్లిదండ్రులు, నా స్నేహితులను మరిఎంతో మందిని మోడల్ గా ఆదర్శంగా తీసుకొని ఈ విధంగా ఉన్నానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి మీరు ఎవరినైనా రోల్ మోడల్ గా తీసుకొని ఎంతో ఎత్తుకు ఎదిగి ఉన్నత శిఖరాల చేరాలని మనకు విద్యా బోధించే ఉపాధ్యాయులు దొరకడం మనకు అదృష్టమని మనం ఏ జన్మలో చేసుకున్న పుణ్యం అని వారిని ఎప్పుడుగౌరవించాలని ఎక్కువ సమయం మొబైల్స్ టీవీలను చూడకుండా చాలా దూరం ఉండాలని అవి చాలా ప్రమాదకరమని ఒక మంచి పుస్తకం తో స్నేహం చేయొచ్చని అన్నారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు జాతీయ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి ఎగ్జిబిషన్ ని సందర్శించారు ప్రతి ఒక్క విద్యార్థిని వాటి ఉపయోగాన్ని ప్రాముఖ్యతను



స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ భార్గవి డిఎం రమేష్ ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్స్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






మొదటి పేజీ తరువాయి..

జరిగింది. కోటి 45 మంది లక్షల మంది భక్తులు మొక్కులు చెల్లించుకోగా జాతర ముగిసిన తర్వాత వచ్చే బుధవారం తిరుగువారం పేరుతో జాతర పూజారులు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో మేడారంలోని బొడ్రాయికి బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మేడారంలోని సమ్మక్క ఆలయంలో అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయాన్ని సైతం ఆడపడుచులు ముగ్గులతో అలంకరించి మట్టితో అలికి ఆలయాలకు నూతన శోభను తీసుకొని వస్తారు. ఈ క్రమంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటి ఆడబిడ్డలకు బట్టలు పెట్టి తల్లులకు మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. తిరుగువారం క్రమంలో బుధవారం సైతం పెద్ద సంఖ్యలో భక్తులు మొక్కులు



# ముగిసిన జన జాతర



చెల్లించుకోవడానికి పోటీ పడటం












కనిపించింది.



















## వేసవిలో నర్సరీలను కాపాడాలి

పర్వతగిరి (ఫిబ్రవరి 28 )సూర్య న్యూస్: ఈ వేసవికాలంలో అన్ని నర్సరీలను కాపాడుకోవాలని ఎంపీడీవో శంకర్ తెలిపారు పర్వతగిరి మండలంలోని మూడెత్తుల తండా శ్రీనగర్ మల్య తండా చింత నెక్కొండ బట్టు తండా గుగులోతు తండా మరియు ఏనుగళ్ళు నర్సరీ లను సందర్శించారు అదేవిధంగా అన్నిగ్రామాల్లో 100 మంది కూలీలతో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, అన్ని నర్సరీలలో షేడ్ నెట్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం అన్ని బ్యాగులు తడిసివిధంగా నీళ్లు పట్టించాలి, అన్ని బ్యాగులలో సీడ్స్ వేయాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ తోపాటు ఏపీవో సుశీల్ ఏపీవో ఎంపీటీసీలు టి ఏ లు , పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు



# పార్టీలోకి ప్రవీణ్ నాయక్ గ్రాండ్‌గా రీయంట్రీ



**ఎవరు అవునన్నా, కాదన్నా, నా గెలుపులో ప్రవీణ్ ది కీలక పాత్ర**

**కష్టపడి పని చేసే నాయకులను వదులుకునే ప్రసక్తే లేదు**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**ఆనందంలో ప్రవీణ్ క్యాడర్**

బయ్యారం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల పరిధి లోని, గంధంపల్లి, కొత్తపేట,గ్రామంలో ఈ రోజు ఇల్లందు శాసనసభ సభ్యులు, కోరం,కనకయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ లోని ముఖ్యమైన సభ్యులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఆకరణంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గిరిజన బిడ్డ భూక్యా ప్రవీణ్ నాయక్ ని పదవి నుండి పార్టీ నుండి బహిష్కరించడం సరైన విధానం కాదని వారన్నారు. అనంతరం.వారు స్వయంగా పార్టీ కండవా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం.ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ పై డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి,పెట్టిన బహిష్కరణన సరైన పద్ధతి కాదని, ప్రవీణ్ నాయక్ నిజంగా ఏదైనా,తప్పు చేసి ఉంటే ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో చేర్చించి, ఆ అంశంలోని నిజ,నిజాలను తెలుసుకొన్న తరువాత తగిన చర్యలు చేపట్టాలని కానీ ఇలాంటి విషయాలు ఏవి కూడా పట్టించుకోకుండా, కేవలం కొందరు నాయకుల చెప్పుడు మాటలు విని ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వలన భవిష్యత్తు లో జరగబోయే ఎంపీ.ఎంపీటీసీ,



జెడ్పిటిసి సర్పంచ్,ఎన్నికలపై ప్రభావం పడే అవకాశం ఉందంన్నారు. కష్టపడే నాయకులను కాంగ్రెస్ పార్టీలో నుండి తీసేసే అర్హత అధికారం ఎవరికి లేదని, ఇల్లందు శాసనసభ కాంగ్రెస్ పార్టీ గెలుపులో భూక్యా ప్రవీణ్ కీలకపాత్ర పోషించాడని అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యంపిటీసిలు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత నీ చిరునామా ఎక్కడ?

**రోడ్డు వేసి కొన్ని రోజులకే పగుళ్లు...!**

**కొరవడిన పర్యవేక్షణ... కోట్ల రూపాయల వృధా**

**క్వాలిటీ రిపోర్టులన్నీ అంతంత మాత్రమే**

**ప్రభుత్వ పని ఏదైనా అంతే**

కాటారం, ఫిబ్రవరి 28, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లెలు ప్రగతి చెందాలని చూస్తుంటే జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం మండలంలో అధికారులు అలాగే కాంట్రాక్టర్లు తో కుమ్మక్కు అయ్యి ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కలకు గండి కొడుతున్నారు.రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ శాఖల ఆధ్వర్యంలో వేల కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. అయితే అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా ప్రభుత్వాలు ఎంత చొరవ చూపినా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి మూన్నాళ్ళ ముచ్చటగా మారిపోతున్నాయి. పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడం, వారు తమ చాంబర్లకే పరిమితమవుతూ ఎంబి రికార్డులు తయారు చేసి బిల్లులకు క్లియరెన్సు ఇవ్వడం, అనంతరం తమకు అందాల్సిన వాటాలను దండుకోవడం వంటివి చోటుచేసుకుంటుండడంతో రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. ఫలితంగా రాజుల పైకం రాళ్ల పాలు అన్న చందంగా గుత్తేదార్లు రోడ్ల నిర్మాణాలకు కేటాయిస్తున్న నిధుల నుండి అధిక మొత్తాన్ని మిగులుబాటకే ప్రాధాన్యతనిస్తున్నారు. వారు రాజకీయ నాయకుల అండదండలతో టెండర్లు దక్కించుకుని ఇష్టారాజ్యంగా రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాటారం మండలం కేంద్రంలోని శ్రీపాద కాలనీలో సీసీ రోడ్డు మంజూరు కాగా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లేకుండా పనులను కొనసాగించడం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు వేసి కొన్ని రోజులు గడవక ముందే కుంగిపోయింది. దీంతో అధికారులు, కాంట్రాక్టర్ల పని తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### క్వాలిటీ రిపోర్టులన్నీ అంతంత మాత్రమే

రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత క్వాలిటీ విభాగం అధికారులు సంబంధిత రోడ్డు నాణ్యతను పరిశీలించి ఫైనల్ బిల్లు చెల్లింపులకు సిఫార్సు చేయాల్సి ఉంటుంది. కానీ, క్వాలిటీ విభాగం అధికారులు నామమాత్రంగానే పర్యవేక్షణ చేస్తూ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై తప్పుడు నివేదికలు ఇస్తున్నారన్న ఆరోపణలు వొస్తున్నాయి. నాణ్యత బాగుందని రిపోర్టులు ఇస్తున్నా ఏడాది తిరగక ముందే గుంతలు పడి, పగుళ్లు ఏర్పడి రోడ్లన్నీ అధ్వానంగా మారుతున్నాయి. మండలంలో నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత కరువవడంతోనే ఈ దుస్థితి ఏర్పడుతుందని, అడుగడుగునా క్వాలిటీ విభాగం అధికారుల వైఫల్యమే కనిపిస్తుందని స్థానికులు మండి పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో అధికారులు కచ్చితంగా వ్యవహరించి నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా చర్యలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితి తలెత్తే అవకాశం ఉండదంటున్నారు.ఏ మాత్రం అవగాహన లేని కిందిస్థాయి సిబ్బందికి నాణ్యత ప్రమాణాల పనులను అప్పగిస్తూ ఉన్నతాధికారులు చేతులు



దులుపుకుంటున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు వివిధ దశల్లో నాణ్యత ప్రమాణాలను పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది. కానీ పనులు పూర్తయిన తర్వాతనే తూతూ మంత్రంగా రోడ్డు సాంపిళ్లు సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్లకు పంపుతున్నారని, ఒకవేళ నాణ్యత లేదని తెలిసినా వెంటనే గుట్టు చప్పుడు కాకుండా కాంట్రాక్టర్లు అధికారులను మేనేజ్ చేస్తున్నారంటూ పలువురు బాహాటంగానే చర్చించుకోవడం గమనార్హం. నాణ్యత లేకుండా పనులుచేస్తే సదరు కాంట్రాక్టర్ నుంచి నిధులను రికవరి చేసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క కాంట్రాక్ట్వ ఇలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలే కనిపించడం లేదు.

### ప్రభుత్వ పని ఏదైనా అంతే...

మండలంలో సిసి, బీటి రహదారులు, సైడ్ డ్రైనేజీలు, కమ్యూనిటీ భవన నిర్మాణాలు ఇతర అభివృద్ధి పనులు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే పనులు పూర్తి చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా కోట్ల రూపాయలను ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తుంది. ప్రజా ప్రతినిధులు పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో నాణ్యత కొరవడిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్దేశం బాగున్న క్షేత్రస్థాయిలో జిల్లా మండల అధికారుల పర్యవేక్షణ లోపంతోనే పనులు పూర్తి చేస్తున్నారని వాదనలు లేకపోలేదు.

# దేశ పురోగతికి ఎంతగానో దోహద పడుతున్న సైన్స్ టెక్నాలజీ



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ : సైన్స్ టెక్నాలజీ అనేది దేశ పురోగతికి ఎంతగా నో దోహద పడుతుందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. వాణిప్రసాద్ అన్నారు. బుధవారం హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇన్సిట్యూట్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. కార్యక్రమానికిరాష్ట్ర పర్యావరణ ,అటవీ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. వాణిప్రసాద్ , జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ , అటవీ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. వాణి ప్రసాద్ మాట్లాడుతూ జీవన విధానంలో సైన్స్ ఒక భాగమని అన్నారు. ఏదైనా ఒక విషయాన్ని లోతుగా తెలుసుకునేందుకు సైన్స్ అనేది తోడ్పడుతుందన్నారు. సైన్స్ , టెక్నాలజీతో దేశం మరింత ముందుకెళ్లుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైన్స్ టెక్నాలజీ కి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సైన్స్ టెక్నాలజీ ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పర్యావరణం పట్ల విద్యార్థులు ఆలోచింప చేసే విధంగా బాధ్యతలను గుర్తు చేశారని నాటిక, పాటలు పాడిన విద్యార్థులను ఉద్దేశించి



అన్నారర. రాష్ట్ర స్థాయి పోటీలో వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రటరీ మారుపాక నగేష్, ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు , విద్యార్థులతో పాటు వివిధ కళాశాలలు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

## స్వీప్ ఆధ్వర్యంలో బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన ర్యాలీ

వరంగల్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా స్వీప్ (సిష్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టరల్ పార్టీసిపేషన్ ప్రోగ్రాం) ఆధ్వర్యంలో యువత ఓటు హక్కు ను వినియోగించుకోవాలని కోరుతూ బుధవారం నర్సంపేట బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ నీ స్వీప్ జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భం







గా జరిగిన సమావేశం లో నోడల్ అధికారి మాట్లాడుతూ 18 సం.నిండి ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఈ వి ఎం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానం పట్ల యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఓటరు చైతన్య రథాలను ఏర్పాటు చేసి అవగాహన కలిగిస్తునామని, ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం లో ఓటు ప్రముఖ పాత్ర వహిస్తుందని, ఓటు హక్కు వినియోగాన్ని బాధ్యత గా భావించాలని ఆమే అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి సారయ్య, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

తొర్రూర్ .ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలం హరిపురాల గ్రామం ప్రభుత్వ పాఠశాలలో భారత శాస్త్రవేత్త సర్ వెంకట్ రామన్ సైన్స్ తోనే దేశ భవిష్యత్తు అని ఆవిష్కరించిన రోజుఫిబ్రవరి 28 .కావున ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం చేపట్టారు. దానిలో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్ ను విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి .విద్యార్థులకు క్విజ్, రంగోలి, పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశ అభివృద్ధి చెందాలంటే సైన్స్ తోనే సాధ్యమవుతుందన్నారు .విద్య అంటే కేవలం మార్కుల సాధన కాదని జ్ఞానం నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,మధుకర్ కుమార్ సంపత్ ,రాజేశ్వరి, శంకర్ విజయలక్ష్మి ,మహేందర్, ఎం శ్రీనివాస్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



మహా ముత్తారం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని యామనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పిల్లమర్రి రాజయ్య కుటుంబాన్ని బుధవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని గోమాస సచిన్. యువసేన కాంగ్రెస్ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమణాకర్ తండ్రి చిత్రంబటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి తన కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాను ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహా ముత్తారం మండల గోమస సచిన్ యువసేన యూత్ కాంగ్రెస్ నాయకులు పలోగొన్నరు.

# బదిలీలు

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో అదనపు కలెక్టర్లు, ఆర్డిఓలు బదిలీలు

హనుమకొండ సూర్య ప్రతినిధి , ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో అదనపు కలెక్టర్లు, ఆర్డిఓ లను బదిలీ చేసింది. హనుమ కొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా ఏ. వెంకట్ రెడ్డి నియమితులయ్యారు. ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) వేణుగోపాల్ భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా బదిలీ అయ్యారు. వరంగల్, హనుమకొండ , జనగామ , స్టేషన్ ఘణపురం , భూపాలపల్లి , పరకాల రెవెన్యూ డివిజన్ల ఆర్డిఓలు వాసుచంద్ర, ఎల్ రమేష్, మురళీ కృష్ణ , వి. రామ్మూర్తి, రమాదేవి , శ్రీనివాస్ కూడా బదిలీ అయ్యారు. వాసుచంద్ర నారాయణపేట ఆర్డిఓ గా, కే. రమాదేవి మెదక్ ఆర్డిఓ గా, మురళీకృష్ణ జీఏడి లో నియమితులయ్యారు. ఎల్. రమేష్ సిరిసిల్ల , కే. శ్రీని వాస్ కల్లూరు ఆర్డిఓగా బదిలీ అయ్యారు. వరంగల్ ఆర్డిఓగా స్రవంతి, భూపాలపల్లి ఆర్డిఓగా ఎం. మంగీలాల్, జనగామ ఆర్డిఓగా డి. కొమురయ్య, హనుమకొండ ఆర్డిఓగా ఎన్ వెంకటేష్ , పరకాల ఆర్డిఓగా కె. నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సూర్య కథనానికి స్పందించిన అటవీశాఖ ఎఫ్ఆర్ఓ డిఆర్ఓ

# పేరుకే అటవీ శాఖ అధికారి డ్రైవర్

### విధుల నుండి డ్రైవర్ తొలగింపు

### తప్పు చేస్తే ఎవరిని వదిలిపెట్టేది లేదు

### ఎఫ్ ఆర్ వో సువర్చలా రెడ్డి





బయ్యారం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం పరిధిలోని మండలంలోని ఏజెన్సీ ప్రాంతాలైన గంధంపల్లి, కొత్తపేట, నామలపాడు, కాచనాపల్లి, కోయగూడెం,సుద్దరేవు, కంబాలపల్లి గ్రామాలలో ఫారెస్ట్ జీబీ డ్రైవర్ అధికారుల అండదండలకుతో ఇష్టారా జ్యంగా అక్రమ కలప, ఇసుక వ్యాపారాలు చేస్తున్నాడని, ప్రముఖ పత్రిక అయినా సూర్యలో పత్రికలో కథనాలను ప్రచురితమైన విషయాలు తెలుసుకున్న వెంటనే, అటవీ శాఖ ఎఫ్ ఆర్ ఓ,సువర్చలా రెడ్డి డిఆర్ఓ, సుధాకర్, ఉన్నతాధికారులు అప్రమత్తమై ఎవరైతే అటవీశాఖ అధికారి డ్రైవరు ఎవరు. ఎందుకు. అక్రమ కలప రవాణా, ఇసుక దందాలకు పాల్ప డుతున్నారో తెలుసుకొని సదరు డ్రైవర్ పై విచారణకు సిద్ధమయ్యారు . దీనిలోనే భాగంగా ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని గంధంపల్లి డ్రైవర్ ఇంటి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం.. ఇదే అంశంపై సూర్య జర్నలిస్ట్ ఉన్నతాధికారులను వివరణ అడగగా, అటవీ శాఖ అధికారి ఎఫ్ఆర్ఓ డిఆర్ఓ సుధాకర్, మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రితం సూర్య పేపర్లో వచ్చిన శీర్షికను ఆధారంగా చేసుకుని అసలు ఏం జరుగుతుంది. అనే అంశంపై తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అటుగా వస్తున్న ట్రాక్టర్ వెహికల్ లో అక్రమ కలప రవాణా జరుగుతున్నట్లు గుర్తిం చడం జరిగింది. ఇదే


పేరుకే అటవీ శాఖ అధికారి డ్రైవర్
పెత్తనం మొత్తం అతనిదే
అక్రమ వ్యాపారులకు అనుమతి విషయంలో ఆయన దిట్ట
అతని అవినీతి విషయంపై
ఆరా తీయని అటవీ శాఖ అధికారులు
నిస్సాయ స్థితిలో మండల ప్రజలు

విషయంపై ఆరా తీయగా సదరు డ్రైవరు విషయాన్ని పక్కదోవ పట్టిస్తున్నాడని గ్రహించిన అధికారులు. అనుమతి లేకుండా అటవీ సంపదను అక్రమంగా ఎలా తరలిస్తారు అని ఇట్టి విషయంపై మీరు ఏమైనా పరిమిషన్ తీసుకు న్నారా, ఆధారాలు ఏమైనా ఉన్నాయని చెప్పి అడగడం ద్వారా జరిగిందని తద్వారా మాకు అలాంటి ఆధారాలు ఏమీ కనిపించకపోవడంతో ఆ ట్రాక్టర్ అక్కడికక్కడే సీజ్ చేసి బయ్యారం రేంజ్ ఆఫీసుకి తరలించడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా ఇదే అక్రమ కలప రవాణా చేస్తున్న సదరు డ్రైవర్ ను విధుల నుండి తొలగించామని ఇకపై అతనికి అటవీశాఖకు ఏం సంబంధం లేదని వివరణ ఇచ్చారు.ఇదే అంశంపై ఇంకా ఎవరు ఉన్నారు. అక్రమ కలప రవాణా ఎవరు చేస్తున్నారుఅని నిగా పెట్టామని భవిష్యత్తులో,ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.



## సమ్మక్క పూజారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్): తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క పూజారి సిద్దబోయిన దశరథం మంగళవారం గుండెపోటు తో మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరామర్శించి ఆర్థిక సాయం చేశారు పూజారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

## కళ్యాణలక్ష్మి కాంగ్రెస్ పార్టీ పథకమే

### ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



మరిపెడ, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని, అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కాంగ్రెస్ పథకాలే అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా హాజరై 36మంది లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని, వారి దొపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిందన్నారు. త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం సైతం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నందకుమార్,రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు

పర్వతగిరి (ఫిబ్రవరి 28 )సూర్య న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విస్డం పాఠశాలల కేజీబీవీ మరియు జడ్.పి.హెచ్.ఎస్ నిర్వహించిన సైన్స్ ఫెస్ట్ లో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల విజ్ఞాన విషయాలపైన దాదాపు 60 రకాలైన ప్రాజెక్టులు, మోడల్స్ తయారు చేసి వాళ్ళ యొక్క ప్రతిభను చాటారు. తదనంతరం విద్యార్థులకు సైన్స్ కు సంబంధించిన క్విజ్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి నారు విస్డం నందు, ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రిన్సిపల్ దేవేందర్ మరియు డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రాబోయే తరానికి మార్గదర్శకులని, వారు విజ్ఞానవంతులైతే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ముందుకు సాగుతుందని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కేజీవీబీ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పెయింటింగ్ పోటీలను పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశిస్తూ పలు సందేశాలని ఇచ్చారు. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నందు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో ప్రిన్సిపల్ రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆసక్తిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు



## చదువుతోంది నర్సరీ.. చెబుతోందీ క్యాబినేట్ హిస్టరీ

### తెలంగాణ కాంగ్రేస్ క్యాబినెట్ మినిస్టర్స్ పేర్లు చెబుతున్న చిన్నారి శ్రీనిక

### ఆకట్టుకున్న చిన్నారి పలుకులు



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: ఆ చిన్నారి చదివేది నర్సరీ కానీ క్యాబినెట్ లోని మంత్రుల వివరాలను అవలీలగా చెప్పేస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామ్ నగర్ కాలనీకి చెందిన చేని శ్రీనివాస్-మౌనిక దంపతుల ప్రథమ పుత్రిక చేని శ్రీనిక.. సుభాష్ కాలనీలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో నర్సరీ చదువుతోంది. తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంలో భాగంగా కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలోని క్యాబినెట్ మినిస్టర్ల పేర్లను అవలీలగా చెప్పేస్తుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో సహా ఆయన క్యాబినెట్ లో ఉన్న మిగిలిన 12 మంది మంత్రుల శాఖలు, ఆ శాఖకు సంబంధించిన మంత్రి పేరును పలికేస్తోంది. తల్లిదండ్రులు శాఖ పేరు మంత్రి పేరు అడగగానే ఇట్టే చెప్పేస్తూ ఆకట్టుకుంటుంది. ఇది విన్న వారంతా వావ్ అంటూ కితాబిస్తుండగా ఆ చిన్నారి తెలివితేటలతో తల్లిదండ్రులు మురిసిపోతున్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



కాటారం, ఫిబ్రవరి 28, మేజర్ సూర్య న్యూస్: జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మండలంలోని కేజీబీవీ స్కూల్లో బుధవారం ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు తరగతులు వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ పరికరాలను ఏర్పాటు చేసి వాటి గురించి వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని అనే అంశంపై 9వ తరగతి విద్యార్థులు నాటక ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చల్ల సునీత మాట్లాడుతూ సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన సందర్భంగా అదేరోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనలకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభ పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, రాజమణి, విజయ, నలిని, లక్ష్మి,శ్రీలత, సరిత,కవిత, నాజీయా, మణిమల, అరుణ, శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.